
కె.కోటపాడు: మందుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


దేవరాపల్లి: తారువలో బీపీ చెక్ చేయించుకుంటున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


చోడవరం: చాకిపల్లి శిబిరాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట

- ఆరోగ్యంతోనే కుటుంబ సంతోషం
- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


బుచ్చెయ్యపేట: శివరాంపురంలో రోగలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

కె.కోటపాడు/దేవరాపల్లి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. సర్పంచ్ చల్లా మంగ ఆధ్వర్యంలో కె.కోటపాడు మండలం కె.సంతపాలెంలోనూ సర్పంచ్ గొంప వరహాలమ్మ ఆధ్వర్యంలో దేవరాపల్లి మండలం తారువలోనూ శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పేషంట్ రిజిస్ట్రేషన్, మందులు, పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం జగన్ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తున్నారన్నారు. కె.సంతపాలెం, చంద్రయ్యపేట, కె.కె.అగ్రహారం గ్రామాలకు చెందిన 387 మంది వైద్య సేవలు పొందినట్లు వైద్యాధికారి నిర్మల తెలిపారు. తారువలో ఆర్థోపెడిక్, జనరల్ వైద్యులు మధుసూధన్, రోహిత్, బి.హారిక, ఎస్. లలిత 342 మందికి వైద్య సేవలందించారు. 322 మందికి ల్యాబ్ టెస్టులు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు కిలపర్తి రాజేశ్వరి, రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఎంపీడీవో కె.శచీదేవి, ఎంఈవోలు డీవీడీ ప్రసాద్, బి.పడాల్‌దాస్, వి. ఉషారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, చంద్రయ్యపేట సర్పంచ్ సబ్బవరపు పార్వతి, పంచాయతీ సెక్రటరీ పి. అప్పలనాయుడు పాల్గొన్నారు.

ముద్దుర్తి శిబిరాన్ని సందర్శించిన విప్ ధర్మశ్రీ

చోడవరం: ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. శుక్రవారం ముద్దుర్తిలో సురక్ష శిబిరంలో 280 మందికి వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న ఆశయంతోనే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. చిన్నపాటి జబ్బుల దగ్గర నుంచి పెద్ద అనారోగ్య సమస్యల వరకు తగిన వైద్యం అందించడంతోపాటు పెద్దాస్పత్రులకు పంపి అక్కడ మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. విద్య, వైద్యం అభివృద్ధిలో దేశానికే ఏపీ ఆదర్శంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, కార్యదర్శి దేవరపల్లి రవి ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దార్ తిరుమలబాబు, సర్పంచ్ కడిమి వెంకట్, ఎంపీటీసీల ఫ్లోర్ లీడర్ పల్లా సంతోషిరమణ, నాయకుడు మోసూరి శ్రీనివాసరావు మాస్టారు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఈవోపీఆర్డీ చైతన్య, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.

రావికమతం: టి.అర్జాపురంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి 439 మంది వివిధ సమస్యలతో హాజరయ్యారు. వీరందరికీ బీపీ, సుగర్ చెక్ చేసి కౌంటర్ల వారీగా వారికి సంబంధించిన వైద్యుని వద్దకు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు దారి చూపి తీసుకు వెళ్లారు. రావికమతం, కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారులు దుర్గాప్రసాద్, రాజ్‌కుమార్, శ్రీరజని రోగులకు సేవలందించారు. అవసరమైన వారికి ఇంజక్షన్లు, మందులు అందించారు. ఎంపీడీవో వెంకన్నబాబు, వైస్ ఎంపీపీ మత్స భవానీప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ ఇల్లపు సన్యాసినాయుడు, నాయకులు రమేష్ నాయుడు, రామునాయుడు పాల్గొన్నారు.

మాడుగుల: పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసాగా నిలుస్తుందని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ రాజారామ్ అన్నారు. శుక్రవారం ఎల్.పొన్నవోలులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. వైద్యాధికారులు కె.ఎం.నాయుడు, ప్రసాద్‌పాత్రుడు, సంతోష్ కుమార్ 280 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ వేగేచిన ప్రభాకరరాజు, ఎంపీడీవో మీనాకుమారి, తహసీల్దార్ పీవీరత్నం పాల్గొన్నారు.

గొలుగొండ: చోద్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 290 మంది రోగులను పరీక్షించారు. 12 మందికి విశాఖకు రిఫర్ చేసినట్టు వైద్యులు గాయిత్రి, మధుసూదనరావు తెలిపారు. జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: చీడికాడ మండలం వరహాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మండల ప్రత్యేకాధికారి బి. మహేశ్వర్ సందర్శించారు. మందుల పంపిణీ, రిజిస్ట్రేషన్‌ను ఎంపీడీవో జయప్రకాష్ రావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ శిబిరంలో వరహాపురం, తునివలస గ్రామాలకు చెందిన 455 మందిని వైద్యులు వెంకటేష్, మృదుల, శ్రీనివాసరావు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదావరలక్ష్మి, మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి, సర్పంచ్‌లు గొల్లవిల్లి చిన్నమ్మలు, పడాల హైమ, నాయకులు లాలం జానకీరామ్, ధర్మిశెట్టి కొండబాబు పాల్గొన్నారు.

మాకవరపాలెం: పైడిపాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి చామంతిపురం, పైడిపాల, పెద్దిపాలెం గ్రామాల నుంచి 410 మంది రోగులు హాజరయ్యారు. వీరికి స్థానిక వైద్యులతోపాటు స్పెషలిస్టు వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. 15 మంది రోగులకు మెరుగైన చికిత్సలు అవసరమని గుర్తించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ వద్ద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, ఎంపీడీవో అరుణశ్రీ, ఎంఈవో మూర్తి, పైడిపాల సర్పంచ్ రుత్తల జ్యోతి, నాయకులు పెట్ల భద్రాచలం, శ్రీను, యూత్ అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

నాతవరం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు గిరిజనులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. సరుగుడు సచివాలయం వద్ద శుక్రవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్షశిబిరాన్ని ప్రారంభించారు. 16 గ్రామాలకు చెందిన 500 మందిపైగా గిరిజనులు వైద్య సేవలు పొందారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరాజ్యోతి, మండల ప్రత్యేకాధికారి జీ.వి.లక్ష్మి, తహసీల్దార్ ఎస్.ఎస్.వి.శ్రీనివాస్‌నాయుడు, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, వైద్యాధికారులు ప్రసన్న, ప్రద్యుమ్నప్రియ, రాజేష్‌నాయుడు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: ఆర్.శివరాంపురంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, డీపీవో శిరీషారాణి పర్యవేక్షించారు. ఆర్.శివరాంపురం, అప్పలంపాలెం, ఆర్. భీమవరం, చిన భీమవరం తదితర గ్రామాలకు చెందిన 402 మంది రోగులను వైద్యులు సంధ్యారాణి, వెంకటకృష్ణ, కిరణ్ పరీక్షించారు. వీరిలో 135 మందికి కంటి సమస్యలున్నట్లు గుర్తించారు. 61 మందికి తీవ్ర అనారోగ్య సమస్యలున్నట్లు గుర్తించి ఆరోగ్యశ్రీ వైద్య సేవలకు ఎంపిక చేశారు. సర్పంచ్‌లు అమ్మునాయుడు, బర్ల శివ, పెదిరెడ్ల మాణిక్యం, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు పాల్గొన్నారు.


రావికమతం: టి.అర్జాపురం శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు


మాడుగుల: ఎల్.పొన్నవోలులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


మాకవరపాలెం: మందులు అందజేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ


మాకవరపాలెం : పైడిపాలలో పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు


మాడుగుల రూరల్: వరహాపురంలో శిబిరాన్ని పరిశీలించిన ఎంపీపీ జయమ్మ


మాడుగుల రూరల్: వరహాపురంలో రోగులు రిజిస్ట్రేషన్ చేస్తున్న వైద్య సిబ్బంది


గొలుగొండ: వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం


నాతవరం: సరుగుడులో ఐసీడీఎస్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ అధికారులు


నాతవరం: వలంటీరు సాయంతో శిబిరానికి వస్తున్న వృద్ధులు

క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు వరహాపురం విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం వరహమూర్తి

మాడుగుల రూరల్: చీడికాడ మండలం వరహాపురం జెడ్పీ హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం డి. వరహమూర్తి శుక్రవారం తెలిపారు. గత నెల 26న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జిల్లా స్థాయి రగ్బీ పోటీలు నిర్వహించారన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పడాల రూపేష్ (10వ తరగతి), శనివాడ నీలవర్ధన్ (9వ తరగతి) ఎంపికయ్యారు. కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని పాఠశాల కమిటీ చైర్మన్ వై. దేముడు, సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, పీఈటీ ఆర్. సింహాచలం, ఉపాధ్యాయులు అభినందించారు.

గర్నికంలో గడ్డివాము దగ్ధం


సహాయక చర్యలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రావికమతం: గర్నికంలో రావి వెంకటరావు అనే రైతుకు చెందిన గడ్డివాము శుక్రవారం సాయంత్రం దగ్ధమైంది. దారిన పోయేవారెవ్వరో కాల్చిపారేసిన సిగరెట్ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. బాధిత రైతు ఫిర్యాదు మేరకు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. లేకుంటే సమీప రైతుల గడ్డివాములు, పశువుల కళ్లాలకు మంటలు వ్యాపించి ఉండేవని పలువురు రైతులు వాపోయారు. ఈ ప్రమాదంలో రూ.10 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా.

ఘనంగా ఎగ్ దినోత్సవం


ఎగ్ అక్షరాల ఆకారంలో ఏర్పడ్డ విద్యార్థులు

మాకవరపాలెం: తూటిపాల స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఎగ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గుడ్డు ద్వారా లభించే ఉపయోగాలను విద్యార్థులకు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులు ఎగ్ అక్షరాల ఆకారంలో ఏర్పడ్డారు. గుడ్డు ఉపయోగాలపై నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు లోవరాజు, సంతోషి, నారాయణరావు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ క్లియ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం


అధ్యక్షుడు సత్యనారాయణ

నర్సీపట్నం: నర్సీపట్నం బ్రాంచ్ ఎల్‌ఐసీ క్లియ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవాడ సత్యనారాయణ, సెక్రటరీగా మాకిరెడ్డి వెంకునాయుడు, ట్రెజరర్‌గా కె.నారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని డివిజన్ నాయకులు అభినందించారు. ఎల్‌ఐసీ క్లియ వెల్ఫేర్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తామని అధ్యక్షుడు పేర్కొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు అవగాహన

రావికమతం: దివ్యాంగ విద్యార్థులకు కల్పిస్తున్న హక్కులు, చట్టాలు గురించి తెలుసుకోవాలని మేడివాడ హైస్కూల్ హెచ్‌ఎం వి.రామారావు, మండల ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మీనాయుడు, జగన్నాథంనాయుడు తెలిపారు. మేడివాడ హైస్కూల్ ప్రత్యేక వనరుల కార్యాలయంలో శుక్రవారం ఉపకరణాలను దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నెన్నో ఉపకరణాలు అందిస్తుందన్నారు.

భూ సర్వేపై ఫిర్యాదులు లేకుండా విధుల నిర్వహణ

నర్సీపట్నం ఆర్డీవో జయరాం


సర్వేయర్లతో మాట్లాడుతున్న ఆర్డీవో జయరాం

రోలుగుంట: రైతుల నుంచి ఫిర్యాదులు రాకుండా భూ సర్వే విధులను సక్రమంగా సర్వేయర్లను నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆదేశించారు. రత్నంపేటలో రైతుకు సంబంధించిన భూ సమస్యపై నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయానికి ఫిర్యాదు వెళ్లింది. దీనిపై ఆయన స్పందించి శుక్రవారం సాయంత్రం ఇక్కడకు వచ్చి రెవెన్యూ సర్వేయర్ ప్రదీప్‌ను సమస్య అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ముందుగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. శాఖాపరంగా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. వివాదాస్పద సమస్యలను పోలీస్ స్టేషన్‌లో పరిష్కరించుకోవాలని సున్నితంగా చెప్పాలన్నారు.

సరుగుడు జలపాతం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి


సరుగుడు జలపాతాన్ని సందర్శించిన ఎంపీపీ లక్ష్మణమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయుడు

నాతవరం: సరుగుడు జలపాతానికి వచ్చే సందర్శకులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. సరుగుడు సమీపంలో ఎత్తయిన రెండు కొండల మధ్యలోంచి ప్రవహించే జలపాతాన్ని శుక్రవారం ఆయన తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్‌నాయుడుతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే గణేష్ సూచన మేరకు ఇటీవల పర్యాటక అటవీశాఖ ఉన్నతాధికారులు ఇక్కడ పర్యటించి జలపాతం అభివృద్ధికి పరిశీలించి నిధులకు ప్రతిపాదనలు చేశారన్నారు. రానున్న కార్తీక మాసంలో రెండు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. సుందరకోట సర్పంచ్ కొండపల్లి రాజు, ఏఎంసీ డైరెక్టరు బండి గంగరాజు, సరుగుడు మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాఠశాలలో కదంబ కార్యక్రమం రికార్డింగ్


రేడియో కార్యక్రమాన్ని రికార్డు చేసిన అధికారులతో విద్యార్థులు

చోడవరం రూరల్: స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో రేడియో కదంబ కార్యక్రమాన్ని రికార్డింగ్ చేశారు. ఆలిండియా రేడియో ప్రసార కార్యక్రమాల నిర్వాహకుడు రామ్ సూర్య ప్రకాశరావు, దిలీప్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఇక్కడ విద్యార్థినులతో కదంబ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు దేశభక్తి గేయాలను, నాటికలను, భగవద్గీత శ్లోకాలను రికార్డింగ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ఐ.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో సంగీత ఉపాధ్యాయిని సోమేశ్వరి తర్ఫీదులో రోజువారీ ఆలిండియా రేడియోలో ప్రసారమయ్యే కదంబ కార్యక్రమానికి శ్రోతలను అలరించే దేశభక్తి గీతాలు, నాటికలు, శ్లోకాలను విద్యార్థినులు శ్రావ్యంగా ఆలపించారు. ఆంగ్ల ఉపాధ్యాయిని ఉమామహేశ్వరి, సీఆర్పీ కె.వి.ఎం.నాయుడు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశు విజ్ఞాన బడి

రోలుగుంట: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో పశు విజ్ఞాన బడి కార్యక్రమాలను స్థానిక పశువైద్యాధికారి సూకేశ్వరరావు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం రోలుగుంట, కొండపాలెం గ్రామాల్లో ఈ కార్యక్రమాలను జిల్లా పశు వైద్యాధికారి బి.ప్రసాదరావు సందర్శించారు. ఈ సందర్భంగా పశువుల పెంపకంపై రైతులకు ఉన్న పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆడపెయ్యల పథకం, పశు విజ్ఞాన బడి, సంచార సేవల గురించి వివరించారు. స్థానిక పశు వ్యాధి ప్రయోగశాల సేవలను అందుకుని, తద్వారా పశు పోషణను శాస్త్రీయంగా చేపట్టాలని కోరారు. ఈ సేవల గురించి అన్ని గ్రామాల పాడి రైతులకు, గొర్రెలు, మేకల పెంపకందారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ సహాయాధికారి యశోద, పాడి రైతులు, గొర్రె, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

ముఖద్వారంతో ప్రత్యేకత సంతరింపు

నాతవరం: జగనన్న లేఅవుట్ల గ్రామంలో ముఖద్వారం నిర్మాణానికి రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షలు మంజూరు చేస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి జి.వి.లక్ష్మి తెలిపారు. వీటిని నిర్మిస్తే జగనన్న కాలనీలు ప్రత్యేకత సంతరించుకుంటాయన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆమె సమీక్షించారు. ఎంపీడీవో హనుమంతరావు, హౌసింగ్ జేఈ జోగారావు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లతో సమావేశం రేపు

కె.కోటపాడు: మండలంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్, ఎంపీటీసీలతో ఈ నెల 15న సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

డ్రైనేజీలలో పూడిక తొలగింపు


డ్రైనేజీలో పూడికను తీయిస్తున్న కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మన్ రామకృష్ణ

నర్సీపట్నం: మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణల పర్యవేక్షణలో పట్టణంలోని అబిద్ సెంటర్ వద్ద కల్వర్టులో పూడికను తీయించారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇక్కడ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. రోజూ ఉదయం శానిటేషన్‌ను పర్యవేక్షిస్తూ, వీధులను, డ్రైనేజీలను పరిశుభ్రం చేయించి శానిటేషన్ మెరుగుకు కృషి చేస్తున్నారు. ప్రధాన రోడ్డుకు మధ్యలో డ్రైనేజీ పూడికపోవడంతో చిన్నపాటి వర్షం పడినా మురుగునీరు ప్రధాన రోడ్డుపై పారుతోంది. దీనిని గమనించిన స్వయంగా దగ్గర ఉండి డ్రైనేజీని పరిశుభ్రం చేయించారు.

17 దేవాలయాల నిర్మాణాలకు టీటీడీ నిధులు

ఎంపీపీ యర్రశెట్టి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

రోలుగుంట: అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా ఎంపీడీవో కె.ప్రభాకరరావు, హౌసింగ్ ఏఈ ప్రేమానందం, ఆర్‌డబ్ల్యూఏఈ రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమావతి, ఎస్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో సూర్యామణి, పశువైద్యుడు సూకేశ్వరరావు అభివృద్ధి గురించి వివరించారు. కొమరవోలులో తాగునీటి సమస్య ఉందని ఎంపీటీసీ రామన్, కుసుర్లపూడిలోని జగనన్న కాలనీలో గృహ ప్రవేశాలు చేసిన వారికి విద్యుత్ లైను, రోడ్డు నిర్మాణం వంటి సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ మద్దు అప్పలనాయుడు కోరారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కృషి మేరకు టీటీడీ (తిరుపతి తిరుమల దేవస్థానం) సహకారంతో మండలంలో 17 దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్టు ఎంపీపీ తెలిపారు. ఒక్కొక్క దానికి రూ.10 లక్షలు కేటాయించామన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం


బల్లవేషధారణ ప్రదర్శన


మహిళ కోలాట ప్రదర్శన

దేవరాపల్లి: లవ్లీ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక నాయుడు వీధిలో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ బొజ్జ గణపయ్య విగ్రహాన్ని ప్రధాన రహదారిలో భారీ భక్తజనం నడుమ ఊరేగించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని వినాయకుడిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాట ప్రదర్శన, బల్ల వేషధారణలు, దేవతా మూర్తుల వేషధారణలు, మహిళల తీన్‌మార్ వాయిద్యాలు, కేరళ వాయిద్యాం, బిందెల డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వాలేటి నాగరాజు పాల్గొన్నారు.

సాగరంలో 153 మందికి వైద్య పరీక్షలు


రోగులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్: కె.జె.పురం భానోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాగరంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ సమీప సంగినవలస అనిల్ నీరుకొండ ఆస్పత్రి వైద్యులు 153 మందిని పరీక్షించారు. వీరిలో 22 మందిని ఉచిత చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని శనివారం ఆస్పత్రి బస్సులో తరలిస్తామని నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ కోట్ని జయమ్మ, ఎంపీటీసీ శ్రీనాథు సూర్యకాంతం మందులు పంపిణీ చేశారు. భానోదయ రూరల్ డెవలప్‌మెంటు సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ రాపేట రామకొండలరావు, నాయకులు కోట్ని సన్యాసినాయుడు, శ్రీనాథు జగ్గారావు, యన్నంశెట్టి వెంకటరావు, పీఆర్వోలు కె. ఉదయ్‌కుమార్, ఆర్. అప్పలరాజు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై డీఈవోకు ఫిర్యాదు


డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నర్సీపట్నం: నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ ఎం.రమణ, ట్రెజరర్ జి.తరుణ్, ఉపాధ్యక్షురాలు జి.గీత డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేశారు. పబ్లిక్ హాలిడే దినాల్లోనూ, వర్కింగ్ దినాల్లోనూ కాలపరిమితి మించి తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ఒత్తిడి గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కనీస సదుపాయాలు, సరైన తరగతి గదులు లేవని, భద్రతా ప్రమాణాలు పాటించకుండా యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.